GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 45 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : అక్టోబర్-15-2024 | పేజీలు : 3



## ప్రధాని మోడీని కలిసిన ఢిల్లీ సీఎం అతీషి

**టీ మీడియా, అక్టోబర్ 14 ,న్యూ ఢిల్లీ:**
ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ ప్రధాని నరేంద్రమోడీని కలిశారు. ఆమె సీఎంగా బాధ్యతలు స్వీకరించాక దేశ ప్రధాని మోడీని కలవడం ఇదే మొదటిసారి ఢిల్లీ సీఎం అతీషి భేటీ ని ప్రధానమంత్రి కార్యాలయం ఎక్స్ ట్విట్టర్ ద్వారా తెలిపింది.అనంతరం ఆమె మాట్లాడుతూ% ఢిల్లీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి బంగ్లా కేటాయింపు పై గవర్నర్, వర్సెస్ సీఎంవో తో మాటలు యుద్ధం నడిచింది, మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఖాళీ చేసిన బంగ్లాలోకీ ఢిల్లీ సీఎం అతీషి మకాం మార్చారు. ఈ సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ప్రధానితో సమావేశం కావడం ప్రాధా న్యతను సంతరించుకుంది.

# చంద్రబాబు అపార అనుభవం మాకు బలం



## పరిపాలనలో ఆయనే స్ఫూర్తి

- వైసీపీని విమర్శించటం ఇష్టం లేదు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కంకిపాడులో పల్లెపండుగ ప్రారంభం

**టి మీడియా, అక్టోబర్ 14,కంకిపాడు:**
ప్రజా ప్రతినిధులుగా ఉన్నంత కాలం పరిపాలన, రాజకీయాలను వేర్వేరుగా చూడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో బలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు మనకు అవసరమని% చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వినియోగించుకోవాలని, లేకపోతే తప్పు చేసినట్టే అవుతుందని పవన్ స్పష్టంచేశారు. అందుకే టీడీపీతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని అన్నారు. పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని మరోసారి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం ప్రారంభించారు. పల్లెల్లో వెలుగులు నింపాలని, సంక్రాంతికి కొత్త కళ సంతరించుకుని అంతా సంతోషంగా ఉండాలని స్పష్టంచేశారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

ఉపాధి హామీ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ?4,500 కోట్ల వ్యయంతో 30 వేల పనులు, 8 లక్షల కుటుంబాలకు వందరోజుల ఉపాధి హామీ పని దినాలు, 3 వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, 25 వేల గోకులాల నిర్మాణం, 10 వేల ఎకరాల్లో నీటి సంరక్షణ కందకాలు తవ్వకం పనుల ప్రారంభ శిలాఫలకాన్ని ఉపముఖ్యమంత్రి పవన్? ఆవిష్కరించారు. కంకిపాడు పంచాయతీలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 95.15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 11 అంతర్గత సిమెంటు రహదారులు రెండు మినీ గోకులాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



### పునాదిపాడుకు ఆరోగ్య కేంద్రం..

పునాదిపాడు గ్రామపంచాయతీలో రూ. 52 లక్షల అంచనా వ్యయంతో రెండు అంతర్గత రహదారుల నిర్మాణానికి, పునాదిపాడు గ్రామంలో రూ. 54 లక్షల అంచనా వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తనకు ఇష్టం ఉండదని ఈ సందర్భంగా పవన్ అన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఎప్పుడైనా ప్రజా సమస్యలను పరిష్కరించారా అని ప్రశ్నించారు. "వైసీపీ హయాంలో151 మంది ఎమ్మెల్యేలు ఉండేవారు. వారెప్పుడైనా ప్రజల సమస్యలపై ఇలా స్పందించారా? ఎంతసేపు వారి నోటి వెంట బూతులు, తిట్లు తప్ప, ప్రజల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదు"అని పవన్ విమర్శించారు.

### సమష్టి కృషితోనే సత్ఫలితాలు..

"ప్రతి గ్రామంలో పనుల పురోగతి, నిధులు చెల్లింపుపై డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేశాం. మేము పారదర్శకంగా ఉన్నప్పటికీ.. అధికారులు కూడా బాగా పని చేయాలి. ఓ ఐఎఫ్ఎస్ అధికారి నా పేరు చెప్పి డబ్బులు అడగినట్లు తెలిసింది. నా దృష్టికి రాగానే విచారణ చేసి, అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశాం. అవినీతి అధికారులు మాకు వద్దు. ఎవరు లంచం పేరుతో ఇబ్బంది పెట్టినా మా దృష్టికి తీసుకురండి. మేము ప్రజలకు సేవ చేయడానికే వచ్చాం.. అభివృద్ధి చేయడం మా బాధ్యత. కంకిపాడులో కూడా డిస్ ప్లే బోర్డులు ఉంటాయి. ప్రజలందరు వివరాలు తెలుసుకోవచ్చు. దేశ చరిత్రలో గ్రామ సభలు, అభివృద్ధి పనులు ఒకేసారి జరగడం ఏపీలోనే చూస్తున్నాం. అన్ని గ్రామ పంచాయతీ వారోత్సవాలలో పనులు ఇవాళ ప్రారంభం అయ్యాయి. పనులు పూర్తి కావాలంటే.. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

### పరిపాలనలో చంద్రబాబు స్ఫూర్తి

పరిపాలన ఎలా చేయాలనే అంశంలో నాకు సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తి. క్యాబినెట్ సమావేశాల్లో చంద్రబాబు బలంగా మాట్లాడతారు. అధికారులు లేవనెత్తే సందేహాలకు కూడా బాబు చెప్పే సమాధానాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. పంచాయతీరాజ్ శాఖలో 30 వేల పనులు చేయాలంటే ఎన్నో శాఖల సహకారం, సమన్వయం తప్పని సరి. ప్రభుత్వాన్ని నడిపే వ్యక్తులకు చిత్తశుద్ధి ఉంటేనే ప్రజలకు మంచి జరుగుతుంది. అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకున్నందుకు అభినందనలు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర అభివృద్ధిలో కీలకమైనది. ఏటా రూ.10వేల కోట్ల నిధులు జాతీయ ఉపాధి హామీ పథకం కింద వస్తాయి. మీ ప్రాంత ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఎలా పని చేస్తారో మీ అందరికీ తెలుసు. కంకిపాడు నుంచి రొయ్యూరు వరకు ఉన్న రోడ్డును సుందరీకరించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

### లంక గ్రామాల్లో కనెక్టివిటీ..

ఎదురుమొండి నుంచి గొల్లమంద వరకు బ్రహ్మయ్యగారి లంక గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఉందని చెప్పారు. కలెక్టర్ బాలాజీ సహా ఎమ్మెల్యేలు ఈ సమస్యను నా దృష్టికి తీసుకు వచ్చారు. లంక గ్రామాలలో ఉన్న కనెక్టివిటీ రోడ్లు వేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నా" అని పవన్ అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలే అజెండాగా ఎమ్మెల్యేలు పని చేస్తున్నారు. ఊరి అభివృద్ధి కోసం జరుపుకుంటున్న పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి చూస్తాం. వంద రోజుల ఉపాధి హామీ పథకంతో ఆర్థికంగా ఎదగాలి. ఆగస్టు 23న ఆమోదించిన అన్ని పనులకు కలెక్టర్లు అనుమతులు ఇచ్చారు. ఇవాళ పండుగ వాతావరణంలో భూమి పూజ చేసుకున్నాం. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేసి, మరోసారి పల్లెల్లో పండుగ చేసుకుందాం" అని పవన్ చెప్పారు.

### ఓజీ అంటే మోదీజీ అనుకున్నా

ప్రధాని మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. "ప్రధాని మోదీతో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అలా అని తరచూ వెళ్లి కలవలేను. కోనసీమలో రైల్వే కూత వినిపించాలని ప్రజల కోరిక. బాపట్ల, మచిలీపట్నం, కోనసీమ ప్రాంతాల సమస్యలను మోదీ దృష్టికి తీసుకెళ్తా. నేను మాట ఇస్తే నిలబడే వ్యక్తిని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కొన్ని సమస్యలు చెప్పారు. అందరిలా చేసేద్దాం అని మాటలు చెప్పను. అందుకే అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం వెతుకుతాను. అన్నారు. ఓజి ఓజి అంటూ అభిమానులు నినాదాలు చేస్తున్నారు. నాకు చాలా కాలం ఓజి అంటే మోదీ అని వినిపించేది. ఆ తరువాత ఓజి అని అర్థం అయ్యిందని చమత్కరించారు.

### రోడ్లు, ఊర్లను బాగుచేసుకుందాం..

ముందుగా రోడ్లు, మన ప్రాంతాలు బాగు చేసుకుందాం. ఆ తరువాత వినోదాన్ని ఆస్వాదిద్దాం. నాయకుడిగా, హీరోగా నన్ను అభిమానిస్తారు. నాతోటి హీరోలందరిలో ఒక్కొక్కరిదీ ఒక్కో శైలి అందరు హీరోలు బాగుండాలి, మంచి సినిమాలుచేయాలి. ముందు బాధ్యతతో పని చేయాలి. ఆ తరువాత వినోదం తప్పకుండా ఉంటుంది. అని పవన్ కళ్యాణ్ వివరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలే అజెండాగా ఎమ్మెల్యేలు పని చేస్తున్నారు. ఊరి అభివృద్ధి కోసం జరుపుకుంటున్న పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి చూస్తాం. పవన్ కళ్యాణ్ దగ్గరే డబ్బులు ఉన్నాయని చంద్రబాబుకు అధికారులు చెప్పారట. నేను ఆరా తీస్తే ఉపాధి హామీ పథకం ద్వారా ఏడాదికి వచ్చే రూ.పది వేల కోట్ల నిధుల గురించి మాట్లాడినట్లు తెలిసింది" అని పవన్ అన్నారు.

## పది జిల్లాల్లో బీ అలెర్ట్...

### నాలుగు రోజులూ భారీ వర్షాలు

- నెల్లూరులో 30 మిల్లీమీటర్ల వర్షం
- టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఆదేశం




**టీ మీడియా, అక్టోబర్ 14, అమరావతి:**
ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తామని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అలెర్ట్ అయ్యారు. జిల్లా కలెక్టర్లు, మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండి, పర్యవేక్షించాలని ఆదేశించారు. అతి భారీ వర్షాలు కురిసే ప్రాంతంలో ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్లు పంపి అలెర్ట్ చేయాలని, చెరువు కట్టల, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని ముఖ్య మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల న్నారు. రెయిన్ ఫాల్ వివరాలను కూడా రియల్ టైంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అప్రమత్తతతో ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ల ఏర్పాటుతో ప్రజల వినతులపై వేగంగా స్పందించాలన్నారు. సమర్థవ ంతమైన నీటి నిర్వహణ ద్వారా చెరువులు, రిజర్వాయర్లు నిండేలా ఇరిగేషన్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఈ పది జిల్లాలు జాగ్రత్త**
ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నెల్లూరులో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని అధికారులు సీఎంకు వివరించారు. మంగళవారం

మిగతా 2లో..

## తిరుమలలో భారీ వర్షాలు..

- 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టీటీడీ



**టీ మీడియా, అక్టోబర్ 14 , తిరుమల:**
తిరుపతితో పాటు ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడురోజులు వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 16న తిరుమల, తిరుపతితో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. సోమవారం టీటీడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. ఇందులో కీలక నిర్ణయం తీసుకున్నది. భారీ వర్షాలతో పాటు భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకొని బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో మంగళవారం ఎలాంటి సిఫారసులు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది.భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈవో శ్యామల రావు ఆదేశించారు. విపత్తు నిర్వహణ

మిగతా 3లో..

## సాయిబాబా వేదనకు సమాధానం చెప్పేదెవరు?



**బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు**

**టి మీడియా ,అక్టోబర్ 14 , హైదరాబాద్ :**
సుదీర్ఘ కాలం జైలు జీవితం గడిపి, నిర్దోషిగా బయటకు వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రొఫెసర్ సాయిబాబా మరణించడం బాధకరమని, సాయిబాబా వేదనకు సమాధానం ఎవరు చెబుతారని బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మౌలాలి లోని సాయిబాబా నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి హరీశ్‌రావు నివాళులు అర్పించారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**కుటుంబ సభ్యులు పడిన వేదన వర్ణనాతీతం**
దశాబ్ద కాలం పాటు ఆయనతోపాటు, ఆయన కుటుంబ సభ్యులు పడిన వేదన వర్ణనాతీతం అని హరీశ్‌రావు అన్నారు. ప్రొఫెసర్ గా పని చేస్తూ, ఆ హెూదాలోనే ప్రాణాలు వదలాలని అనుకున్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఉద్యోగం కూడా కోల్పోయారని, వంద మందికి శిక్ష పడినా ఒక నిర్దోషికి శిక్ష పడవద్దు అనేది మన న్యాయ సూత్రమని, ఇది సాయిబాబా విషయంలో వర్తిస్తుందన్నారు. 90 శాతం అంగవైకల్యం ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్నారని, అలాంటి వ్యక్తి పట్ల అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా నిర్దోషిగా బయటకు వచ్చి స్వేచ్ఛా వాయువులు పీల్చే సమయంలో ఇలా జరగడంపై దురదృష్టమన్నారు. తన శరీరాన్ని కూడా గాంధీ ఆసుపత్రికి డొనేట్ చేసిన సాయిబాబా ఆదర్శంగా నిలిచారన్నారు.

**గన్ పార్క్ వద్ద సాయిబాబా పార్థివదేహం**
గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహానికి పలువురు నివాళులర్పించారు. సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతివ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం అక్కడే 10 నిమిషాలు పాటు అంబులెన్స్ ను అక్కడే నిలిపారు.. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు.

**సమాజాన్ని చదివిన మేధావి...నారాయణ**
పుస్తకాలు కాకుండా సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి వ్యక్తి అని కొనియాడారు. గన్‌పార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు.

## మద్యం దుకాణం లాటరీ విజేత కిడ్నాప్



**టీ మీడియా, అక్టోబర్ 14 ,శ్రీ సత్యసాయి:**
శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం ఎగ్గిలి శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఆర్ రంగనాథ్ అనే వ్యక్తిని కొందరు (టిడిపి వర్గం) సోమవారం కిడ్నాప్ చేసినట్లు బాధితుని భార్య అశ్విని పుట్టపర్తి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆమె ఫిర్యాదు మేరకు సోమవారం పుట్టపర్తి పట్టణంలో నిర్వహించిన మద్యం దుకాణాల కేటాయింపుకు సంబంధించి లాటరీలో లేపాక్షి మద్యం దుకాణం నంబర్ 57 కు గాను ఆర్ రంగనాథ్ అనే వ్యక్తికి లాటరీ తగిలింది. విషయం తెలిసిన వెంటనే మింగేష్ మరికొంతమంది తన భర్త రంగనాథను బలవంతంగా వాహనంలో ఎక్కించుకొని వెళ్లారు.తమ వద్ద మద్యం షాపుకు డబ్బులు కట్టేందుకు లేవని చెబుతూ, మీకెందుకు మద్యం షాపు అంటూ తూలనాడుతూ నా భర్త రంగనాథ్ ను అక్రమంగా కిడ్నాప్ చేశారని, బాధితుడు భార్య అశ్విని ఆరోపిస్తున్నారు. వాస్తవానికి తమ వద్ద డబ్బులు ఉన్నాయని, లాటరీ తగలగానే చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె పేర్కొన్నారు.తమకు న్యాయం చేయాలంటూ ఆమె తన బంధువులతో కలిసి లాటరీ నిర్వహిస్తున్న సాయి ఆరామం వద్ద ధర్నా నిర్వహించారు. ఇదిఇలా ఉండగా రంగనాథ్ ను కిడ్నాప్ చేసిన కిడ్నాపర్లు బేరాలు సాగిస్తూ పది లక్షల నుంచి 15 లక్షలు నగదును మీకు ఇస్తాము, మద్యం దుకాణం వదిలేయాలని, మాకు అప్పజెప్పాలని డిమాండ్ చేసినట్లు సమాచారం.

## మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**టీ మీడియా, అక్టోబర్ 14 , హైదరాబాద్:**
తెలుగు సినీ పరిశ్రమ ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సోమవారం గద్దర్ సినీ అవార్డుల కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తెలంగాణ అంటేనే ఆట, పాటలని% తెలంగాణ ఆట, పాటలను ప్రపంచానికి పరిచయం చేసిన మహెూన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ' తెలంగాణ రాష్ట్ర సాధనకు సమాజాన్ని చైతన్యవంతం చేసిన ప్రజాయుద్ధం గద్దర్ అని డిప్యూటీ సీఎం అన్నారు.ఇదిలా ఉంటే

మిగతా 3లో..

## ఆహారంలోనూ వివక్షే

- జైళ్లలో దళితుల భయానక పరిస్థితి



**టీ మీడియా, అక్టోబర్ 14 ,డెహ్రాడూన్ :**
కులం ఆధారంగా పని కేటాయింపు మాత్రమే కాదు ఆహారం అందించే విషయంలోనూ వివక్ష తప్పదని ఖైదీలు పేర్కొన్నారు. దళిత ఖైదీలుగా జైళ్లలో తాము ఎదుర్కొన్న భయంకరమైన, దిగ్భ్రాంతికరమైన విషయాలను వివరించారు. " ఒక ఖైదీ జైలులోకి అడుగుపెట్టిన క్షణంలోనే కుల వివక్ష మొదలవుతుంది. ఇది వాస్తవం. చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది." అని దళిత కార్యకర్త దౌలత్ కున్వర్ వెల్లడించారు. కున్వర్ పలుమార్లు జైలు పాలయ్యారు. గతంలో జైలుకి వెళ్లిన ప్రతిసారీ.. ఇదే కథ పునరావృతమయ్యేదని చెప్పారు. యుపి మరియు ఉత్తరాఖండ్ జైళ్లలో గడిపిన విచారణలో ఉన్న ఖైదీలు కూడా తాము ఎదుర్కొన్న వివక్షను వెల్లడించారు.ఖైదీలు జైలులోకి అడుగుపెట్టగానే అధికారులు మొదట కులాన్ని గురించి ప్రశ్నిస్తారు. తర్వాత ఇతర వ్యక్తిగత వివరాలతో పాటుగా నమోదు చేస్తారు. కులానికి సంబంధించిన సమాచారం మొత్తం జైలు అంతటా తెలియజేస్తారు. దాని ఆధారంగానే పని కేటాయించబడుతుంది. దళితులకు శుభ్రం చేయడం, ఊడ్వడం వంటి పనులను అప్పగిస్తారు. ఒకవేళ ఎవరైనా తిరస్కరిస్తే .. జైలు యంత్రాంగం ఆదేశాల మేరకు ఇతర ఖైదీలు

మిగతా 3లో..

# రేవంత్‌కు పరీక్షగా కొండా సురేఖ

- స్పష్టత ఇచ్చిన హైకమాండ్



**టీ మీడియా, అక్టోబర్ 14 , హైదరాబాద్:**
మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మంత్రిగా ఉంటూ చేస్తున్న వ్యాఖ్యలు...నిర్ణయాలు ముఖ్యమంత్రి రేవంత్ కు సమస్యలు తెచ్చి పెడుతోంది.సురేఖ శైలి ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతోంది. ఇప్పటికే నాగార్జున కుటుంబం పైన చేసిన వ్యాఖ్యలతో జాతీయ స్థాయిలో సురేఖ విమర్శలు ఎదుర్కొన్నారు. తాజాగా మంత్రిగా ఉండి పోలీసు స్టేషన్ కు వెళ్లి సీఐ సీట్లో కూర్చోవటం వివాదాస్పదంగా మారింది. సురేఖ వ్యవహారం పైన ఏఐసీసీ సైతం ఇప్పటికే రేవంత్ కు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది.

### సురేఖ కామెంట్లతో

మంత్రి కొండా సురేఖ దూకుడు కొత్త సమస్యలకు కారణమవుతోంది. మాజీ మంత్రి కేటీఆర్ ను టార్గెట్ చేసే క్రమంలో సమంత గురించి సురేఖ చేసిన వ్యాఖ్యల పైన పెద్ద దుమారమే చెలరేగింది. కేటీఆర్ అంశం పక్కకు పోయి..సురేఖ టార్గెట్ అయ్యారు. పరోక్షంగా ప్రభుత్వం, కాంగ్రెస్ లక్ష్యంగా మారాయి. ఆ తరువాత సురేఖ తన వ్యాఖ్యలను ఉప సంహించుకున్నా.. వివాదం మాత్రం సమిసిపోలేదు. సురేఖ పైన హీరో నాగార్జున కేసు దాఖలు చేసారు. ఈ వ్యవహారం పైన అమల నేరుగా ప్రియాంక గాంధీతో మాట్లాడారు. పార్టీ నాయకత్వం సైతం సురేఖ విషయంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

### పోలీసు స్టేషన్‌లో

అయితే, సురేఖ పైన వెంటనే చర్యలు తీసుకుంటే రాజకీయంగా సమస్యలు వస్తాయని సీఎం రేవంత్ భావించారు. దీంతో, సురేఖ తన వ్యాఖ్యలు ఉప సంహించుకొనేలా పార్టీ సూచించింది. ఇక, తాజాగా సొంత పార్టీ నేత రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయులతో సురేఖ వర్గ మధ్య విభేదాలు పోలీసు స్టేషన్ కు చేరాయి. వర్సెస్ ఎమ్మెల్యే అన్నట్టుగా వార్ ఓ రేంజ్‌లో జరుగుతోంది. ఫోటోతో మొదలైన వివాదం, తర్వాత ఫ్లెక్సీల చింపివేత, ధర్నాలు, దాడులు, అరెస్టుల దాకా వెళ్లింది. దీంతో మంత్రి రంగంలోకి దిగి పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం..సీఐ కుర్చీలో ఆమె కూర్చోవడం మరో వివాదానికి కారణమైంది. తమ వారిని విడిచి పెట్టాలని మంత్రి హెూదాలో సురేఖ చెప్పటం మరింత వివాదంగా మారింది.

### మరో వివాదం

మంత్రి నేరుగా స్టేషన్ కు చేరటంతో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కూడా చేరుకున్నారు. తన వర్గీయులపై పెట్టిన కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో ఆమె వర్గీయులు అక్కడకు భారీగా చేరుకుని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అధికారంలో ఉన్న సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేతో విభేదాల కారణంగా మంత్రి స్టేషన్ కు వచ్చి అధికారి కుర్చీలో కూర్చోవటం ఇప్పుడు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతోంది. సురేఖ దూకుడు స్వభావం ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ కు సమస్యగా మారుతోంది. దీంతో..సురేఖ తీరు ఇదే విధంగా ఉంటే త్వరలోనే చర్యలు తప్పవనే సంకేతాలు పార్టీ నుంచి ఇస్తున్నట్లు సమాచారం..



## జిల్లా ఎస్పీని కలిసిన పోక్సో కోర్టు పిపి

**టీ మీడియా, అక్టోబరు 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పోక్సో కోర్టుకు సంబంధించి ప్రభుత్వం నియమించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రసిక్యూటర్ గోపాల్ రెడ్డితో కలిసి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఎస్పీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ సమన్వయంతో బాధితులకు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించి శిక్షల శాతం పెంచి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ అన్నారు.

## నల్లగుంట్ల లో ఉచితవైద్య శిబిరం



**టీ మీడియా అక్టోబర్ 14 పెద్దదోర్నాల :**
పెద్ద దోర్నాల మండలంలోని నల్లగుంట్ల.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొర్ర ప్రోలు పరిధిలోని దోర్నాల మండలం లోని నల్లగుంట్ల లో వైద్యాధికారి లక్ష్మీనారాయణ . ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠ శాలలో జరిగినది. ఈ కార్యమంలో డాక్టర్ . లక్ష్మీనారాయణ. మాట్లాడుతూ. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరినారు. వానలు విపరీతంగాకురుస్తున్నదున అందరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పినారు. సీ జనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోధకాలు, మెదడు వాపువ్యాధులు రాకుండా, ఇంటి పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, మురుగునీరు లేకుండా చూసుకోవాలని కూడా చెప్పారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ నారాయణ, చోట గౌస్ మొహిద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు,మలేరియా సూపర్వైజర్ ఇశ్రాయేలు, సూపర్వైజర్ రాఘవేంద్ర రావు, ఏ.ఎన్.ఎం.లక్ష్మి దేవి, ఆశాలు నాగమ్మ, మల్లీశ్వరి, వెంకటమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- వాకిటి ఆంజనేయులు ముదిరాజ్



**టి మిడియా,అక్టోబర్ 14, మక్తల్:**
వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటీ ముదిరాజ్ మాక్తల్ లో డిమాండ్ చేశారు. అడుగడుగున బీసీలను అవమానపరుస్తూ, మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తూ ఆత్మగౌరవంతో చెలగాటమాడుతున్నారని, ఈ దేశానికి విద్యను అందించిన మహనీయుడు బడుగు బలహీనవర్గాలు ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను అరెస్టు చేయాల్సిందిపోయి వారికి కొమ్ముకాస్తున్న స్థానిక ఎసిపి నందిరాం, సిఐ సుకూరు వెంకన్నలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని వెంటనే దుండగులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కూల్చడం యావత్ బీసీల పై దాడి చేసిందంతో సమానమని, ఎంతో అవమానకరమైన ఘటనని దుయ్యబట్టారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా, అక్టోబర్ 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం పాత బజార్ కు చెందిన మహమ్మద్ బురానుద్దీన్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు.నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన చికిత్స కోసం తమకు ఆర్థికపరమైన సహకారం అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాధితుడికి ప్రభుత్వం తరపున రూ.2లక్షల 50 వేల విలువగల ఎల్ఓసి ని మంజూరు చేయించారు.ఈ సందర్భంగా సోమవారం ఎల్ఓసి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ రహీం సమక్షంలో బాధితుడు బురానుద్దీన్‌కు అందజేశారు.ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబాన్ని ఆపదలో ఆదుకున్నందున కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.


## వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



**టీ మీడియా, అక్టోబర్ 14 ,పెద్ద దోర్నాల:**
ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య శాఖ మంత్రివర్యులు . సత్య కుమార్ యాదవ్ నిమర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ కూటమి నాయకులు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగడ్ల శ్రీనివాసులు..ఎన్డీఏ కూటమి. ఇన్చార్జులు...టీపీడీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు.. బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు, .ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ, ఎర్రగొండపాలెం టిడిపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు,దోర్నాల బిజెపి. మండలం అధ్యక్షులు సురవరం. గండి వీరారెడ్డి. పెదార వీడు మండల అధ్యక్షులు బి కోటిరెడ్డి.టిడిపి దోర్నాల మండలం అధ్యక్షులుటిడిపి మండల అధ్యక్షులు ఏరువా. మల్లికార్జు రెడ్డి పెద్దారవీడు టిడిపి. మండల అధ్యక్షులు,మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,గిరిజనమోర్చా స్టేట్ జోనల్ ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు నాయక్ దేవసోత్ ,టిడిపి నాయకులు శనగ నారాయణరెడ్డి, రెంటపల్లి సుబ్బా రెడ్డి,బట్టు. సుధాకర్ రెడ్డి. . షేక్ మాబు సత్యనారాయణ గౌడ్. మంత్ర నాయక్. కామేపల్లి వెంకటేశ్వర్లు. కాకర్ల కోటయ్య. ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అటవీశాఖ కార్యాలయంలోనే మందు విందు

- ముగ్గురు అధికారులు సస్పెండ్



**టీ మీడియా, అక్టోబర్ 14 ,జగిత్యాల :**
దసరా వేడుకలకు అటవీశాఖ కార్యాలయాలన్నే బార్ అండ్ రెస్టారెంట్‌గా మార్చేసిన అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ముగ్గురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దసరా పండుగకు ఒక రోజు ముందు నుంచే కార్యాలయంలో మందుపార్టీతో పాటు, అడవి జంతువుల మాంసంతో అధికారులు విందు చేసుకున్నారు. చిత్రీకరిస్తున్న మీడియాపైనా అధికారులు చిందులు తొక్కారు మీడియా కథనాలతో అటవీ శాఖ అధికారులు స్పందించారు. విచారణ చేపట్టిన అటవీశాఖ.. జగిత్యాల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ్ కుమార్‌తో పాటు, ముత్యంపేట బీట్ ఆఫీసర్ సాయిరాంపై సస్పెన్షన్ వేటు వేసింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వాచర్ లక్ష్మణ్‌ను విధుల నుంచి తొలగించింది.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యేఆర్థిక సాయం



**టీ మీడియా, అక్టోబర్ 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో రాజనగరం 12 వ వార్డులో మరణించిన లక్ష్మయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .వనపర్తి పట్టణంలో రాజనగరం 12 వ వార్డుకు చెందిన లక్ష్మయ్య అది మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ముద్దాంగుల శీను, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్, ముద్దాంగుల రమేష్ , పసుపుల దస్తగిరి , ముద్దాంగుల రాములు, రక్త రాములు, రామచంద్రయ్య అందరు కలిసి మరణించిన లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. అదే విధంగా వనపర్తి పట్టణంలో 15 వ వార్డుకు చెందిన చెన్ను భాయ్ మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు రఘు యాదవ్ తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రఘు యాదవ్, జి సురేష్, కిరణ్ , దిలీప్, శివకుమార్, అఖిల్ గౌడ్, నందిమల్ల శివ, కళ్యాణ్ , అందరు కలిసి మరణించిన చెన్ను బాయ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.వనపర్తి పట్టణంలో రాజనగరం 12 వ వార్డుకు చెందిన లక్ష్మయ్య మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ముద్దాంగుల శీను, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్, ముద్దాంగుల రమేష్, పసుపుల దస్తగిరి, ముద్దాంగుల రాములు, రక్త రాములు, రామచంద్రయ్య అందరు కలిసి మరణించిన లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగాఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.1వ వార్డుకు చెందిన సౌందర్య సోమవారం మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రఘు యాదవ్, జి సురేష్, కిరణ్ ,శివకుమార్, నందిమల్ల శివ, కళ్యాణ్, ఆర్ టి కిరణ్, నాగమ్మ, పల్లి రాములు, ఎస్ బాలు మోహన్, రాజ్, భాస్కర్, చింటూ, మహేష్ అందరు కలిసి మరణించిన సౌందర్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## మహిళలకూ అధిక సంఖ్యలో మద్యం షాపులు

- ముగిసిన దుకాణాల కేటాయింపు



**టీ మీడియా, అక్టోబర్ 14 ,అమరావతి :**
ఏపీ వ్యాప్తంగా మద్యం దుకాణాల కేటాయింపు ప్రశాంతంగా ముగిసింది. లాటరీ విధానం ద్వారా దరఖాస్తుదారులకు షాపుల కేటాయింపు జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 3396 దుకాణాల లాటరీ ద్వారా కేటాయింపు కోసం మొత్తం 89, 882 దరఖాస్తులు రాగా.. లాటరీ ప్రక్రియ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. కాగా.. పూర్తి బందోబస్తు నడుమ నిర్వహించిన ఈ లాటరీ కొన్ని ప్రాంతాల్లో ఎన్నికలను తలపించింది. ఉదయం నుంచి నిరాటంకంగా జరిగి లాటరీ విధానాన్ని మధ్యాహ్నం 3 గంటలకు పూర్తి అయింది. ఢిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ, యూపీ రాష్ట్రాల నుంచి టెండర్లు వేసి వ్యాపారులు షాపులను దక్కించుకున్నారు.50 నుంచి 100 షాపులకు దరఖాస్తులు చేసిన సిండికేట్‌కు ఐదు నుంచి 10 షాపులు దక్కినట్లు సమాచారం . విశాఖ, విజయవాడ, కృష్ణ వంటి పలు జిల్లాల్లో మద్యం దుకాణాలను మహిళలు చేజిక్కించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 16, కృష్ణా జిల్లాలో ఏడు, విశాఖ జిల్లాలో 11 షాపులను మహిళా మణులు కైవసం చేసుకున్నారు.సిండికేట్‌గా ఏర్పడి 10 నుంచి 30 వరకు షాపులు వేసినా అదృష్టం తలుపు తట్టకపోవడంతో కొంతమంది దరఖాస్తుదారులు నిరాశతో వెనుదిరిగారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు షాపుల కేటాయింపు ప్రక్రియ కొనసాగింది. ఇవాళ షాపు పొందిన వారి నుంచి డబ్బు కట్టించుకొని అధికారులు ప్రొవిజనల్ లైసెన్స్ ఇస్తున్నారు. రేపు సాయంత్రం నుంచి డిపోలో స్టాక్ తీసుకొని 16వ తారీఖున దుకాణాలను వ్యాపారులు తెరవనున్నారు. రేపు సాయంత్రం వరకు ప్రభుత్వ మద్యం దుకాణాలు నడవనున్నాయి. అనంతరం షాపులు దక్కించుకున్నవారు మద్యం అమ్మకాలను జరపనున్నారు.

# ఆహారంలోనూ వివక్షే

(మొదటిపేజీ తరువాయి...)
అతనిని తీవ్రంగా కొడతారు" అని కున్వర్ పేర్కొన్నారు.హాపూర్ నివాసి ఇందర్ పాల్ (43) తాను ఎదుర్కొన్న దారుణమైన ఘటనను వివరించారు. నేను జైలులో 67 రోజులు ఉన్నాను. కానీ 67 సంవత్సరాలుగా ఉన్నట్లు అనిపించింది. తమ జీవితాల్లో ఎన్నడూ చేయని తక్కువ స్థాయి పనులను ఖైదీలతో ఏవిధంగా చేయిస్తారో చూశాను. మేమంతా నేరస్తులమే అయినా కొందరిని ఉన్నతంగా చూస్తారు. రెండు వారాల పాటు నన్ను ఊడవమని చెప్పారు. అనారోగ్యానికి గురై పనిచేయలేనపుడు మరుగుదొడ్లు శుభ్రం చేయమని చెప్పారు. బ్రష్ లేకుండా క్లాత్ లేదా ఒట్టి చేతులతో శుభ్రం చేయాలని చెప్పారని" అన్నారు.కేవలం పనిలోనే కాకుండా ఆహారం విషయంలోనూ వివక్షత ఉండేది. అక్రమ ఆయుధాలను కలిగి ఉన్నందుకు ఏడు రోజులు యుపి జైలులో గడిపిన మోను కశ్యప్ (23) మాట్లాడుతూ.. తక్కువ కులాలకు చెందిన ఖైదీలకు ఆహారం పరిమితంగా ఇచ్చేవారు. మరికొందరు స్వేచ్ఛగా తినేవారని అన్నారు. లేకుంటే బెదిరింపులు లేదా తీవ్రంగా కొట్టేవారని అన్నారు. దళిత ఖైదీలు ఆహారం కోసం ప్రత్యేక క్యూలైన్‌లో ఉండాలని యుపి జైలులో అధికారులు తరుచూ చెప్పేవారని రామ్‌బహదూర్‌అనేమరోఖైదీపేర్కొన్నారు.మిగిలిపోయిన ఆహారం పెట్టే .. జంతువుల్లా భావించేవారని అన్నారు.అట్టడుగు వర్గాలను లక్ష్యంగా చేసుకుని కుల ఆధారిత కార్మిక విభజనను బలపరిచే దేశవ్యాప్తంగా జైలు మాన్యువల్స్‌లోని "వలస పాలన కాలం" నాటి నిబంధనలను తక్షణమే సవరించాలని ఈ నెల 3వ తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పుతో జైళ్ల విధానాలలో మార్పులు వస్తాయని దళితులు ఆశిస్తున్నారు.సుప్రీంకోర్టు తీర్పు పోలీసుల్లో కూడా ఆశావాదాన్ని రేకెత్తించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న న్యాయానికి సంకేతమని యుపి డిజిపి పేర్కొన్నారు. భారత జైళ్లలో ఖైదీల గౌరవాన్ని పునరుద్ధరించడానికి ఇది ఒక సాహసోపేతమైన ముందడుగు. శతాబ్దాలుగా వృత్తి, కులం మిళితమై.. మొత్తం సమాజంపై అణచివేత, అవమానకర జీవితాల్లోకి తోసేసిందని అన్నారు. ఆర్టికల్ 21తో అనుసంధానమైన ఈ తీర్పు సమానత్వాన్ని పెంపొందించే సంస్కరణలను కోరుతూ.. జైళ్లలో కులం ఆధారిత ఖైదీల గొలుసులను అంతం చేయాలని పిలుపునిచ్చిందని యుపి ఉన్నత పోలీస్ అధికారి పేర్కొన్నారు.

### ప్రశంసలు కురిపించిన సామాజిక కార్యకర్తలు

ఈ తీర్పుపై పలువురు సామాజిక కార్యకర్తలు కూడా ప్రశంసలు కురిపించారు. జైలు మాన్యువల్‌లను మార్చడం ప్రారంభం మాత్రమేనని దళిత ఉద్యమకారుడు, మీరట్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సతీష్ ప్రకాష్ పేర్కొన్నారు. అసలు సమస్య మనస్తత్వం. కుల ఆధిపత్య సమాజంలో జైలులోపలా, బయటా ఆదిపత్యం కొనసాగుతోంది. సామాజిక స్పృహ అవసరమని ప్రకాష్ పేర్కొన్నారు. జైలు వార్డెన్‌ల మాన్యువల్‌లో దళితులు అంటే ఊడ్వడం, శుభ్రం చేయడం వారి వంశపారంపర్య వృత్తులుగా పరిగణిస్తారని న్యాయవాది, ఎన్‌సిఆర్ కి చెందిన దళిత కార్యకర్త కిషోర్ కుమార్ పేర్కొన్నారు.సుప్రీంకోర్టు తీర్పు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల బాధ్యతను మరింత పెంచిందని బులంద్‌షహర్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, అదనపు జిల్లా న్యాయమూర్తి షెహజాద్ అలీ పేర్కొన్నారు. ఫిర్యాదులను పరిష్కరించేందుకు తరచుగా జైళ్లను సందర్శిస్తున్నామని అన్నారు. తీర్పు ఉల్లంఘించిన వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు.



## వరద బాధితుల సహాయార్థం విరాళం

**టీ మీడియా, అక్టోబరు 14,పెద్ద దోర్నాల:**
విజయవాడ వరద బాధితుల సహాయార్థం యర్రగొండపాలెం నియోజకవర్గం తరపున %=ం% 30,85,000/- రూపాయల చెక్కును అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . విరాళంగా అందించారు. ఈ సందర్భంగా భారీ విరాళం అందించి వరద బాధితుల పక్షాన అండగా ఉన్నందుకు చంద్రబాబు టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు కి విరాళాలు అందించిన వారికి అభినందించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు . మండల టిడిపి కన్వీనర్ ఏరువా. మల్లికార్జున్రెడ్డి. టీ.ఎన్ .టి యు. సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి. ఎస్సీ సెల్ నాయకులు. చంటి . గొట్టం శ్రీనివాస్ రెడ్డి.. తంగిరాల మధుసూదన్ రెడ్డి. పాల్గొన్నారు.

## జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు



**టీ మీడియా, అక్టోబర్ 14 , ఢిల్లీ :**
వక్ఫ్ (సవరణ) బిల్లును పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ సమావేశాన్ని సోమవారం పలువురు ప్రతిపక్ష ఎంపిలు బహిష్కరించారు. కమిటీ నిబంధనలకు అనుగుణంగా పనిచేయడం లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ఎంపిలు గౌరవ్ గొగోరు, ఇమ్రాన్ మసూద్, డిఎంకె ఎంపి ఎ. రాజా, శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాద్ పార్టీ ఎంపి మొహిబుల్లా, ఆప్ ఎంపి సంజరు సింగ్‌లు ఈ సమావేశాన్ని బహిష్కరించారు.తమ తదుపరి కార్యాచరణను నిర్ణయించేందుకు ప్రతిపక్ష సభ్యులు అనంతరం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. లోక్‌సభ స్పీకర్‌ని సంప్రదించవచ్చని ఇద్దరు ఎంపిలు సూచించారు. బిల్లుని పరిశీలిస్తున్న పార్లమెంట్ జాయింట్ కమిటీ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయడం లేదని ఎంపి అరవింద్ సావంత్ మీడియాతో పేర్కొన్నారు.

**తిరుమలలో భారీ వర్షాలు..**
ప్రణాళికపై టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. 48 గంటల్లో తిరుపతిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో టీటీడీ 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందనీ, మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈఓ స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈఓ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు.అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు, తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొండ చరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలనీ, ఘాట్ రోడ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్ అంతరాయ పరిస్థితిల్లో జనరేటర్లు నడిపేందుకు ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఐటీ విభాగం భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు.

## సాయిబాబా వేదనకు సమాధానం చెప్పేదెవరు?

(మొదటిపేజీ తరువాయి..)
సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు.

**సాయిబాబా మృతికి కేంద్రమే బాధ్యత : కోదండ రాం**
సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారని కోదండరామ్ గుర్తుచేశారు..ఇప్పటికే ఆయన నేత్రాలను ఐ బ్యాంక్ కు దానం చేశారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం



**టీ మీడియా, అక్టోబర్ 14 , హైదరాబాద్:**
నగరంలోని పలుచోట్ల వర్షం కురుస్తున్నది. కూకట్‌పల్లి, ఆల్విన్ కాలనీ, నిజాంపేట, కేపీహెచ్‌బీ కాలనీ, ప్రగతినగర్, బాచుపల్లి, కొంపల్లి, కుత్బుల్లాపూర్, అల్వాల్, నేరెడ్‌మెట్, గచ్చిబౌలి, మియాపూర్, ఖాజాగూడ, బంజారాహిల్స్‌లో వర్షం పడుతున్నది. అలాగే. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, వికారాబాద్ జిల్లా తాండూరుతో పాటు బహదూర్‌పల్లి, సూరారం, గుండ్లపల్లి పోచంపల్లి, సుచిత్ర, కొంపల్లి, జీడిమెట్ల, బాలానగర్, మేడ్చల్, కృష్ణాపూర్, గండిమైసమ్మ, మల్లంపేట్, దుండిగల్‌లోనూ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని.. నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతాయని పేర్కొంది. తూర్పు, ఆగ్నేయ దిశలో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

## మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి..)
గద్దర్‌ను అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తిగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం%ొ%. గద్దర్ అవార్డులను పునఃప్రారంభించాలని నిర్ణయించిందని తెలిపారు. సినీ పరిశ్రమలో అందర్నీ గౌరవించుకోవాలి, ప్రతి అవార్డు గొప్పగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమకు పెద్దపీట వేస్తోందని, ఈ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సినీ పరిశ్రమకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు మేం సిద్ధంగా ఉన్నామని మీ అందరికీ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నట్టు వివరించారు.అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరు మీద సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు కమిటీ సభ్యులకు వివరించారు. గద్దర్ అవార్డుల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని, ఏ తేదీన నిర్వహించాలనే దానిపై కమిటీ నిర్ణయం తీసుకోవాలన్నారు. మరికొద్ది రోజుల్లో మరోసారి సమావేశమై త్వరగా నిర్ణయాలు తీసుకోవాలని కమిటీ సభ్యులను డిప్యూటీ సీఎం కోరారు.ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమిటీ సభ్యులు నర్సింగరావు, తనికెళ్ల భరణి, సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, దిల్ రాజు, హరీష్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, అల్లాని శ్రీధర్, గుమ్మడి విమల సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.